


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

సోమవారం 22 జూన్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2




## యోగాతో మానసిక ఒత్తిడి దూరం.. సామర్థ్యంతో విధులు





భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కోసం ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం సాగింది. ఈ యోగా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నర్సింహా స్వయంగా పాల్గొని, పోలీస్ సిబ్బందితో కలిసి వివిధ రకాల ఆసనాలు, ప్రాణాయామం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం ఒత్తిడితో కూడిన విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి యోగా ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా, వృత్తిపరమైన బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన శక్తి లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్నకుమార్, నరసింహ చారి, సీఐలు వెంకటయ్య, రాజశేఖర్, ఆర్ఐలు ప్రవీణ్, జానయ్య, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొని యోగాసనాలు వేశారు.




## నీట్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ





భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట పట్టణంలో నీట్ పరీక్ష నిర్వహిస్తున్న తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ గురుకుల మహిళా కళాశాల నందు పరీక్షా కేంద్రాన్ని ఎస్పి నరసింహ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు, పరీక్షకు హాజరౌతున్న విద్యార్థులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపినారు. బందోబస్తు వివరాలు, విద్యార్థుల హాజరు వివరాలను స్థానిక డిఎస్పీ ప్రసన్న కుమార్ ను అడిగి తెలుసుకున్నారు, పరీక్ష అనంతరం పరీక్ష పత్రాలను తరలించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్పి పలు సూచనలు చేశారు.

## లోక్ ఆదాలత్ నందు 5108 కేసులు పరిష్కారం

భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన శనివారం రోజున నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ నందు న్యాయశాఖతో సమన్వయంగా పని చేసి సూర్యాపేట జిల్లా పోలీస్ పెండింగ్ లో ఉన్న కేసుల్లో 5018 కేసులను పరిష్కరించడం జరిగిందని సైబర్ మోసాలకు సంబంధించి 75 కేసుల్లో 27 లక్షల 78 వేల రూపాయలను బాధితుల ఖాతాలో జమ చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 1298 క్రిమినల్ కేసులు, 1907 ఈ-పెట్టీ కేసులు, 1903 యం.వి యాక్ట్, డ్రంకన్ డ్రైవ్ కేసులు పరిష్కరించడం జరిగినది అన్నారు. పోలీస్ శాఖ కోర్టులతో సమన్వయంగా పటిష్టంగా పనిచేయడం వల్ల ఈ కేసులు పరిష్కరించడం సాధ్యమైందని తెలిపారు. దీనికోసం ప్రణాళికతో పనిచేసి పరిష్కరించదగిన కేసులను ముందుగానే గుర్తించాం అన్నారు. అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, జిల్లా క్రైమ్ రికార్డ్ బ్యూరో సిబ్బంది ఎప్పటికప్పుడు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు. ఈ క్రమంలో బాగా పనిచేసిన జిల్లా పోలీస్ శాఖ సిబ్బందిని అభినందిస్తున్నాను అని తెలిపారు

## గీత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

-పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలి..

-తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్



భానుపురి/సూర్యాపేట టౌన్

గీత కార్మికుల పెన్షన్ ఎక్స్‌గ్రేషియా, లైసెన్స్ సొసైటీల సమస్యలు జూలై లోపు పరిష్కరించాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ధర్మభిక్షం భవనంలో సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమాని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బొమ్మగాని ధర్మ బిక్షం నేతృత్వంలో అనేక పోరాటాలు చేసి పెన్షన్, లైసెన్స్, ఎక్స్‌గ్రేషన్లు సాధించుకున్నామని అది ధర్మభిక్షం పోరాట ఫలితమైన అని కొనియాడారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించకుండా కాలయాపన చేస్తూ గీత కార్మికులపై సవితి తల్లి ప్రేమను చూపిస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో వారికి రావాల్సిన 10 కోట్ల రూపాయలు బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన హెచ్చరించారు. పెన్షన్ పొందుతున్న గీత కార్మికుడు చనిపోతే ఆ పెన్షన్ ఇతర పెన్షన్ల మాదిరిగా భార్యకు వచ్చేటట్లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం రేగటి లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కోఆర్డినేటింగ్ సెక్రెటరీ బొమ్మగాని నాగభూషణం, జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ కోటయ్య, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి, నియోజకవర్గ కార్యదర్శి బండారం లక్ష్మయ్య, తొట్ల ప్రభాకర్, బూర వెంకటేశ్వర్లు, తొట్ల వెంకన్న, బూర సైదులు, రేగటి సాంబయ్య, పందుల జానయ్య, ఎడెల్లి శ్రీకాంత్, అయితే గాని కామేష్, రెడ్డి మల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలకు అన్నప్రసాద వితరణ చేయడం అభినందనీయం









భానుపురి /సూర్యాపేట టౌన్

పుట్టినరోజు సందర్భంగా ఆర్భాటాలకు వెళ్లకుండా పేద ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి, శ్రీశైల మల్లికార్జున సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, ప్రముఖ వ్యాపారవేత్త ఇమ్మడి సోమ నరసయ్య ను తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో ముందు ఉంటారని, ముఖ్యంగా ఆధ్యాత్మిక సామాజిక సేవ రంగంలో ఎన్నో సేవలు అందిస్తారని కొనియాడారు. ఆర్యవైశ్యులు ఏర్పాటుచేసిన స్వచ్ఛంద సంస్థలు బడుగు బలహీన వర్గాలకు సేవలందించాలన్నారు. సూర్యాపేటలో శ్రీ వాసవి సేవాసమితి స్థాపించి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్, నాయకులు కలకోట లక్ష్మయ్య, మీలా వంశీ, వెంపటి శబరినాథ్, మంచాల శ్రీనివాస్, శ్రీరంగం రాము, యమ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగాదినోత్సవ వేడుకలు










భానుపురి /సూర్యాపేట టౌన్

12వ అంతర్జాతీయ దినోత్సవ సందర్భంగా సూర్యపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రంలో అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు ఆదివారం బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చకిలం రాజేశ్వరరావు, డాక్టర్ సుధీర్ కుమార్ డాక్టర్ సతీష్ పాల్గొనడం జరిగినది. సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం నిర్వాహకులు చాడ పాపి రెడ్డి తో పాటు వారి యొక్క శిష్య బృందం యోగ సాధకులు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా చకీలం రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో ప్రతి మనిషికి యోగా అవసరమని యోగాలో ఆసనాలే కాకుండా ప్రాణాయామములు, ధ్యానం ఉంది కాబట్టి మానసిక ఒత్తిడికి యోగ ఎంతో అవసరం అన్నారు.డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ వేల సంవత్సరాల క్రితం భారతదేశంలో ఉద్భవించిన యోగ. శారీరక,మానసిక ఆధ్యాత్మిక సాధనల కలయిక అని, శివుడిని మొదటి యోగి లేదా ఆది యోగిగా భావిస్తారు అని వేదాలు ఉపనిషత్తుల నుంచి నేటి ఆధునిక ఆచరణ వరకు దీని చరిత్ర అనేక దశలుగా విస్తరించిందని తెలిపారు.ఆ కాలంలో మునులు, ఋషులు, మంత్రాలు యజ్ఞాల ద్వారా ఆధ్యాత్మిక ఉన్నతికి యోగాను ఉపయోగించారు అని శాస్త్రాలు తెలుపుతున్నాయన్నారు. ఈ కాలాన్ని యోగా స్వర్ణ యుగంగా చెప్పవచ్చు అని,పతంజలి మహర్షి యోగాను క్రమబద్ధీకరించి మనసును, ఇంద్రియాలను నియంత్రించే అష్టాంగ యోగం ( యామ, నియమ,ఆసనా, ప్రాణాయామ, ప్రత్యహరణ, ధారణ, ధ్యాన సమాధి ) సూత్రాలను రూపొందించారు అన్నారు. ఇది శారీరక ఆరోగ్యం ప్రాణాయామం శరీర శుద్ధి పై ప్రధానంగా దృష్టి పెట్టిందన్నారు. 19వ శతాబ్దం చివర్లో యోగా ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందనీ ప్రధాని నరేంద్ర మోడీ యోగా మీద శ్రద్ధ పెట్టి అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుటకు కృషిచేసి నేడు పట్టణాలతో పాటు పల్లెల్లో కూడా యోగాను తీసుకెళ్లడానికి ఎంతో ప్రయత్నం జరుగుచున్నది అని వారు తెలియజేయడం జరిగినది. నేటి ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడికి యోగ ఉత్తమ పరిష్కారమని గురూజీ చాడ పాపిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంత్ నిరంకార సంస్థ అధ్యక్షురాలు కడారి సరళ బ్రాహ్మణ కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్రరావు, మల్లారెడ్డి, వీ లింగయ్య, గోరెంట్ల శ్రీనివాస్, ముప్పారపు నాగేశ్వరరావు, భాస్కరాచారి, జాల వెంకటరెడ్డి, కళ్యాణి, శ్రీదేవి, సుజాత, సంధ్య, సుధాకర్, రాజు, పద్మ, లక్ష్మి, మురళీకృష్ణ, ఉమా, వెంకన్న, రవికుమార్, అజయ్, సరిత,మంజుల, ధనలక్ష్మి శ్రీలత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహణ




భానుపురి/చివ్వెంల

అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని మండల పరిధిలోని వట్టికమ్మం పహాడ్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఆయుర్వేద ఆరోగ్య కేంద్రం, వట్టికమ్మం పహాడ్ వారు నిర్వహించారు.ఈ సందర్భంగా యోగ ఇన్‌స్ట్రక్టర్ దేశగాని ఉప్పలయ్య యోగ యొక్క విశిష్టత, ఆరోగ్య ప్రయోజనాలు మరియు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.అనంతరం యోగ ప్రోటోకాల్‌ను గ్రామస్తులతో కలిసి నిర్వహించి యోగాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యశాల వైద్యురాలు డాక్టర్ ఇందిరా,గ్రామ పంచాయతీ సర్పంచ్ గోగుల ఈదయ్య, పంచాయతీ కార్యదర్శి గుగులోతు రమేష్, ఉప సర్పంచ్ దండ సతీష్,ఫార్మాసిస్ట్ నాగభూషణ్, ఎస్ఎన్‌వో ఉపేంద్ర, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ సుశాంత్, వార్డు సభ్యులు జంపాల అంజయ్య, గోగుల వీరబాబు, చీమ మానస, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది తదితరులు హాజరయ్యారు.



## గౌరవ డాక్టరేట్ పురస్కారం నకు ఎంపికైన రంగు ముత్యంరాజుగురుస్వామి

భానుపురి /సూర్యాపేట టౌన్





సూర్యాపేట జిల్లా కేంద్రం నకు చెందిన ఆధ్యాత్మిక సామజిక సేవకులు, ఉద్యాన విస్తరణ అధికారి , రంగు ముత్యంరాజు గురుస్వామి ఆసియా అంతర్జాతీయ సాంస్కృతిక అకాడమీ (ఆసియా అంతర్జాతీయ సాంస్కృతిక పరిశోధన విశ్వవిద్యాలయం) యాజమాన్యం ద్వారా గౌరవ డాక్టరెట్ కు ఎంపికైనారు. ఉద్యానవనం, దైవత్వం, ఆధ్యాత్మికత,సామాజిక సేవ విభాగంలో గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఈ డాక్టరెట్ ను ఈ నెల 27 తమిళనాడు రాష్ట్రం హోసూర్ లో జరిగే కార్యక్రమం లో ప్రదానం చేస్తారు. రంగు ముత్యం రాజు నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామం లో రైతు కుటుంబంనకు చెందిన రంగు సత్తయ్య గౌడ్ బుచ్చమ్మ దంపతులకు మొదటి సంతానంగా 1977 మే 9 న జన్మించారు.అతను చిన్న తనం నుండే, ఆధ్యాత్మిక, సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 1994 సంవత్సరం లోనే నవోదయ యువజన సంఘం స్థాపించి మిత్రులతో కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భారత జాతీయ విద్యార్థి సంఘం లో పనిచేశారు.గత 25 సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామి దీక్ష తీసుకొంటూ, గురుస్వామి గా పూజలు చేస్తూ,ఎంతో మంది స్వాములకు అయ్యప్ప తత్త్వం అలవరుస్తూ భక్తుల్లో దైవత్వం,సేవా భావం కలిగేలా కృషి చేస్తున్నారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ లో పనిచేస్తూ దాతల సహకారం తో పేదలకు అన్నదానం,అల్పాహారం పంపిణి చేస్తున్నారు. రైతులకు సేవా చేయాలనే దృక్పధంతో తక్కువ వేతనం ఉన్నప్పటికీ గత 16 సంవత్సరాలనుండి ఉద్యాన శాఖ లో పని చేస్తూ రైతులకు సేవలు అందిస్తున్నారు. జర్నలిజం పైన మక్కువ తో తాను 1997 నుండి పత్రిక రంగంలో ఉంటూ జర్నలిస్ట్ గా నిస్వార్థం గా పనిచేస్తున్నారు. తనను గౌరవ డాక్టరేట్ పురస్కారం నకు ఎంపిక చేసిన ఆసియా అంతర్జాతీయ సాంస్కృతిక అకాడమీ (ఆసియా అంతర్జాతీయ సాంస్కృతిక పరిశోధన విశ్వవిద్యాలయం) యాజమాన్యం కు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ వాసవి సేవా సమితి రాష్ట్ర మహిళా రాజకీయ విభాగ్ చైర్మన్ గా మోరిశెట్టి నివేదిత లక్ష్మాది







భానుపురి /సూర్యాపేట టౌన్

శ్రీ వాసవి సేవా సమితి రాష్ట్ర మహిళా రాజకీయ కమిటీ చైర్మన్ గా సూర్యాపేట మునిసిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది నియామకమయ్యారు. ఈ మేరకు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ చైర్ పర్సన్ నివాసములో శ్రీ వాసవి సేవాసమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించినందుకు పూరి సురేష్ శెట్టి కి ధన్యవాదాలు తెలిపారు. శ్రీ వాసవి సేవాసమితి చేస్తున్నటువంటి సేవ కార్యక్రమాలకు నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవర్శెట్టి నాగరాజు కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ గౌరవ సలహాదారులు గోపారపు రాజు సభ్యులు గుండా వెంకన్న(సుమన్) తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు యోగ అభ్యసనం ధ్యానం చేయాలి





భానుపురి /సూర్యాపేట టౌన్

అనునిత్యం మనం నిర్వహించే విధి నిర్వహణలో మనం చేసే పనుల వలన మనం శారీరకంగా మానసికంగా ఒత్తిడికి గురై అనేక రుగ్మతలకు గురువు అవుతున్న విషయాలను అధిగమించడానికి ప్రతి ఒక్కరం ప్రతిరోజు కొంత సమయాన్ని యోగా అభ్యసనం ధ్యానాన్ని చేయాలని సూర్యాపేట జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యాపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్ లక్ష్మీ శారద కోరినారు. ఈరోజు ఉదయం సూర్యాపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సూర్యాపేట జిల్లా కోర్టు భవన సముదాయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన లక్ష్మీ శారద మాట్లాడుతూ యోగ అభ్యసనం ద్వారా మనం మనసు ప్రశాంతత పొందుతామని ఆరోగ్య రుగ్మతులను అధిగమిస్తామని మంచి ఆరోగ్యంతో మన విధి నిర్వహణలో మంచి ఫలితాలు వచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సూర్యాపేట జిల్లా నిర్వాహకురాలు వేముల స్వర్ణ యోగ అభ్యసనం గురించి తెలియజేసి యోగాసనాలు నేర్పించినారు.ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అపూర్వ రవళి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మంచాల మమత, సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హసేన్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెంబర్ బొల్లెద్దు వెంకటరత్నం, కే ప్రియదర్శిని, ప్రభుత్వ సహాయ న్యాయవాది దొరేపల్లి రమేష్ పూర్వ సహాయ ప్రభుత్వ న్యాయవాది డప్పు మల్లయ్య, పూర్వ బార్ సోసియేషన్ అధ్యక్షులు కొంపల్లి లింగయ్య, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# ఘనంగా బచ్చు పురుషోత్తం జన్మదిన వేడుకలు















భానుపురి/సూర్యాపేట టౌన్

శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం జన్మదిన వేడుకలు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి సేవాసమితి కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా ఫ్రూట్ కట్ చేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్ గుప్తా తో పాటు శ్రీ వాసవి సేవాసమితి ప్రధాన కార్యదర్శి దేవర్శెట్టి నాగరాజు కోశాధికారి సోమ ప్రవీణ్, ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ జిల్లా ఆర్య వైశ్య మహాసభ నాయకులు కల కోట లక్ష్మయ్య,కొండ శ్రీనివాస్, ఉప్పలంచ్ కృష్ణ,రామారావు, నాగేశ్వర రావు,వెంకటేశ్వర్లు,సతీష్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రశాంతంగా నీట్ పరీక్ష

**-జిల్లాలో ఐదు సెంటర్లలో 763 మంది హాజరు**

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్



నీట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. జిల్లాలో మొత్తం ఐదు సెంటర్లలో పరీక్ష నిర్వహించినట్లు వెల్లడించారు. జిల్లాలో మొత్తం 908 మంది విద్యార్థులకు గాను 763 మంది విద్యార్థులు హాజరు కాగా 145 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు.

## పోలీసు అధ్వర్యంలో జిల్లాలో వారంరోజుల పాటు డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాలు

భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

ప్రజలు, యువత భాగస్వామ్యం కావాలి అని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ కోరారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం జూన్ 26 సందర్భంగా సూర్యాపేట జిల్లాను మాదకద్రవ్యాల (డ్రగ్స్) గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎస్పి నరసింహ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, ఈగల్ ఫోర్స్, సూర్యాపేట జిల్లా పోలీస్ అధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సోమవారం నుండి వారం రోజుల పాటు మాదకద్రవ్యాల (డ్రగ్స్) మరియు గంజాయి నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి తెలిపినారు. సమాజానికి పట్టిన డ్రగ్స్ మహమ్మారిని అంతమొందించడానికి “SAY NO TO DRUGS” నినాదంతో యువతను, విద్యార్థులను మరియు ప్రజలను చైతన్యపరచడమే ఈ ప్రచారం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల భారీ నుండి మన పిల్లలను, మన సమాజాన్ని రక్షించుకోవాల్సిన కనీస బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విద్యాసంస్థలు, జన సమూహాలు, కమ్యూనిటీ హాల్స్, వ్యాపార సముదాయాలు, ట్రాన్స్పోర్ట్ సముదాయాలు, ఇతర అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను యువతను వాహన డ్రైవర్లను మహిళలను భాగస్వామ్యం చేసి డ్రగ్స్ నిర్మూలనపై చైతన్య పరుస్తామని తెలిపారు.




## నేడు భువనగిరి, సూర్యాపేట జిల్లాల్లో మంత్రి జూపల్లి పర్యటన

భానుపురి /హైదరాబాద్

పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం (జూన్ 22న) యాదాద్రి - భువనగిరి, సూర్యాపేట జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా బౌద్ధ క్షేత్రాలైన ఫణిగిరి, గాజులబండలో సంరక్షణ, పునరుద్ధరణ పనులను మంత్రి ప్రారంభించనున్నారు. పర్యాటక అభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో చేపట్టిన భువనగిరి కోట అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తారు.

**-పర్యటన సాగనుందిలా...**

ఉదయం 7:30 - 8:00 గంటలకు భువనగిరి కోట అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించనున్నారు. అనంతరం పనుల పురోగతిపై సమీక్షించనున్నారు. ఉదయం 10:30 గంటలకు సూర్యాపేట జిల్లాలోని ప్రసిద్ధ ఫణిగిరి బౌద్ధ క్షేత్రంలో సంరక్షణ, పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 12:45 - 1:15 గంటలకు గాజులబండ బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించి, సంరక్షణ, పునరుద్ధరణ పనులను



ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3:45 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు కొలనుపాకలోని సోమేశ్వరాలయాన్ని సందర్శించి, పర్యాటక, వారసత్వ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్ష నిర్వహిస్తారు.

## సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా ఉప్పల శ్రవణ్ కుమార్ నియామకం



భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా ఉప్పల శ్రవణ్ కుమార్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆదివారం సూర్యాపేట పట్టణ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు నియామక పత్రం అందజేశారు. వీరు గతంలో వాసవి క్లబ్ కోశాధికారిగా సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అసోసియేట్ కార్యవర్గ సభ్యులు గోపారపు రాజు, సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అదనపు కార్య దర్శి గుండా వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమ ప్రవీణ్ కుమార్ లు ఉన్నారు.